# 302 (Old Syllabus)

III

Total No. of Questions – 16

Total No. of Printed Pages – 4

Regd. No.

Part - II

TELUGU, Paper – I

(Second Language)

*Time : 3 Hours ]* *[ Max. Marks : 100*

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారము సమాధానములను వరుస క్రమంలో వ్రాయండి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. $1 \times 6 = 6$

(1) చోద్యం బయ్యెడి – – – – – – – దాత్పర్యంబు భాషింపుమా.

(2) విద్య నిగూఢ – – – – – – విద్య నెఱుంగని వాడు మర్త్యుడే ?

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానిని 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. $1 \times 6 = 6$

(1) కర్ణార్జునుల ద్వంద్వ యుద్ధం జరిగిన విధం తెలపండి.

(2) ముత్యాల సరాలు పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. $1 \times 6 = 6$

(1) పావురాలు వలలో తగులుకున్న విధం తెల్పండి.

(2) పాల్కురికి సోమన రచనలు తెలిపి, వాటిని సంక్షిప్తంగా వివరించండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి. $2 \times 4 = 8$

(1) శబ్ద సందేశం కథలో నాగమణి కుటుంబాన్ని విడిచి జెడ్డా వెళ్ళడానికి గల ఆర్థిక పరిస్థితులను వివరించండి.

(2) తల్లి ఆవును అమ్మడంతో రాయుడి మనో వేదనను వివరించండి.

(3) పల్లె బడి కథలోని ఉపాధ్యాయుని పాత్రను వివరించండి.

(4) చదువుకునే వయసులో ఆనందం, విశ్వనాథం మధ్య ఉన్న స్నేహాన్ని చిత్రించండి.

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2 × 3 = 6

(1) చూపఱు ప్రభూతాశ్చర్యులై రచ్చటన్.

(2) నైతిక ధాన్య బీజములు నాటి ప్రశాంతి ఫలంబు లిత్తురో.

(3) రేపు పూసే చిగురుకి సరికొత్త ఊపిరివి.

(4) మూర్ఖుని మూర్ఖత మాన్పవచ్చునే.

VI. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 × 3 = 6

(1) నవ విధ భక్తి మార్గములు తెల్పండి.

(2) మిత్రుడి లక్షణాలు తెల్పండి.

(3) సంక్రాంతి పండుగనాడు వేసే భోగిమంట ఆంతర్యం తెలియజేయండి.

(4) ప్రతిభా సాధన వల్ల కలిగే ఫలితమేమి ?

VII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 × 3 = 6

(1) ఆంధ్ర మహిళా సభను గురించి వివరించండి.

(2) పులిని ఎదుర్కోవడానికి ఎద్దులను ఉపయోగించి పన్నిన వ్యూహం ఏమిటి ?

(3) అత్తెసరు – జన నిరుక్తి గూర్చి వివరించండి.

(4) మాతృ భాషలో విద్యాబోధన వల్ల కలిగే ఫలితాలు తెలపండి.

VIII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. (పాఠ్యాంశ కవులు / రచయిత) 2 × 3 = 6

(1) పోతన కవితా రీతులను సమీక్షించండి.

(2) అలిశెట్టి ప్రభాకర్ కవితా శైలిని పేర్కొనండి.

(3) కనుపర్తి వరలక్ష్మమ్మ రచనలను పేర్కొనండి.

(4) దోణప్ప చేసిన భాషా సేవను తెలపండి.

IX. ఈ క్రింది లేఖలలో **ఒక** దానిని గురించి రాయండి. 1 × 5 = 5

(1) కళాశాల ప్రధానాచార్యులు గారికి సెలవు కోరుతూ లేఖ వ్రాయండి.

(2) మీ క్షేమ సమాచారము, విద్యాభ్యాసంను గూర్చి తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.

X. ఈ క్రింది పదములలో నాల్గింటికి విడదీసి, సంధి పేరు, సూత్రం వ్రాయండి. $4 \times 3 = 12$

(1) యుగాంత (2) ఇట్లనియె (3) సుఖపుష్టి సేయు

(4) శాల్యోదనము (5) తిమిరౌఘ (6) ధరేంద్ర

(7) మొలకెత్తు (8) ఇంతయగునని

XI. ఈ క్రింది పదములలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు వ్రాసి, సమాసాల పేర్లు తెలపండి. $4 \times 2 = 8$

(1) తల్లిదండ్రులు (2) విష్ణు చరిత్ర (3) మూడు గతులు

(4) కొయ్య బొమ్మలు (5) అన్న వస్త్రములు (6) సరికొత్త ఊపిరి

(7) పద్మాక్షుడు (8) హిమాద్రి

XII. ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి సాధారణ వ్యాసం వ్రాయుము. $1 \times 5 = 5$

(1) మాతృ భాష – తెలుగు

(2) లలిత కళలు

(3) నైతిక విలువలు

XIII. ఈ క్రింది ఆంగ్ల వాక్యములను తెలుగులోనికి అనువదించండి. $5 \times 1 = 5$

(1) Mahatma Gandhi was born at Porbandar.
(2) I met my Grand-mother yesterday.
(3) These Mangoes are very sweet.
(4) Take care of your health.
(5) Four Monkeys sat on the coconut tree.

XIV. ఈ క్రింది గద్యమును చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. $5 \times 1 = 5$

ఏదైనా ఒక పద్యాన్ని, కవితని లేదా కావ్యాన్ని అధిక్షేపిస్తూ, హేళనగా, హాస్యంతో తిరిగి రాయడాన్ని పేరడీ అంటారు. పరిహాస దృష్టి ప్రధానంగా ఉండాలి. తెలుగులో వినుకొండ వల్లభరాయుడు వ్రాసిన క్రీడాభిరామంలో మొదటిసారిగా పేరడీ లక్షణాలు కన్పిస్తాయి. కాకతీయుల నాటి ఏకశిలా నగరంలోని సమస్త పౌర జీవితాన్ని 'సెల్యులాయిడ్' పై చూపిన హాస్య, అధిక్షేప సాంఘిక కావ్యం – క్రీడాభిరామం. ఇది తెలుగులో తొలి కల్పిత కావ్యం కూడా. కాసల్నాటి గోవింద మంచన శర్మ, టిట్టిభ సెట్టి అనే ఇద్దరు యువ మిత్రులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఓరుగల్లు నగరంలో చూసిన వింతలు, విశేషాలు, వినోదాలను సుందరంగా చిత్రించిన కావ్యం.

ప్రశ్నలు :

(1) దేనిని పేరడీ అని అంటారు ?

(2) తెలుగులో మొదటిగా ఏ గ్రంథంలో పేరడీ లక్షణాలు కనిపిస్తాయి ?

(3) క్రీడాభిరామాన్ని రచించింది ఎవరు ?

(4) ఏ నగరానికి చెందిన పౌర జీవితం క్రీడాభిరామంలో వర్ణించారు ?

(5) తెలుగులో తొలి కల్పిత కావ్యం ఏది ?

XV. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. **5 × 1 = 5**

(1) కర్ణుడు ఏ రాజ్యానికి అధిపతి ?

(2) 'ప్రహ్లాదుని విద్యాభ్యాసం' ఏ గ్రంథం నుండి గ్రహించారు ?

(3) అమృతము పొందినదెవరు ?

(4) గురజాడకు శాశ్వత కీర్తి తెచ్చిన నాటకం ఏది ?

(5) సంక్రాంతి ఖండిక రచయిత ఎవరు ?

(6) జాషువాకు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించిన గ్రంథం ఏది ?

(7) కొమ్మలకు అండగా ఉండేది ఎవరు ?

(8) అజ్ఞాతంగా నివసిస్తూ త్యాగం చేసేదే ఎవరు ?

XVI. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏక పద/ ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. **5 × 1 = 5**

(1) చిత్రగ్రీవుని చెలికాని పేరేమిటి ?

(2) దుర్గాబాయి తల్లిదండ్రులు ఎవరు ?

(3) తంజావూరులోని గ్రంథాలయం పేరేమిటి ?

(4) సోమన మొదటి కృతి ఏది ?

(5) శత పత్రంకు లభించిన అవార్డు ఏది ?

(6) చాకరి అనే పదం ఏ పదం నుండి వచ్చింది ?

(7) తెలుగు వర్ణమాలలోని అక్షరాలు ఎన్ని ?

(8) 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నది ఎవరు ?

---